కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 24 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 17, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## జగ్గారెడ్డి కూతురు... నిశ్చితార్థానికి హాజరైన రేవంత్



2




## సీనియర్లకే కాంగ్రెస్ పార్టీ పదవులు


పీసీసీ అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి

సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

2

# పాకిస్తాన్ పౌరులను... భారత్‌కు రానివ్వం

### భారత్‌లో ఉన్న పాక్ పౌరులు వారంలోగా ఖాళీ చేయాలి



పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలు నిలిపివేత

సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటన

అటారి చెక్ పోస్టును నిలిపివేసిన కేంద్రం

భారత రక్షణ దళాలతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ

ఉగ్రదాడిపై దర్యాప్తు ముమ్మరం..

రంగంలోకి ఎన్ఐఏ బృందం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిని భారత్ అత్యంత తీవ్రంగా పరిగణించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు దౌత్యపరంగా కఠిన చర్యలకు దిగింది. పహల్గాం ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించిన కేంద్రం.. ఆ దేశంతో దౌత్య సంబంధాలకు సంబంధించి ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. పాకిస్థాన్‌తో కుదుర్చుకున్న సింధూ నదీ జలాల ఒప్పందం-1960 వెంటనే నిలిపివేత. అటారీలోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు తక్షణమే మూసివేత. సరైన ధ్రువపత్రాలతో భారత్‌కు వచ్చినవాళ్లు మే 1లోపు తిరిగి వెళ్లిపోవాలని ఆదేశం. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషేధం. దీని కింద ..మిగతా 2లో

## సర్జికల్ స్ట్రైక్స్ భయంతో... సరిహద్దుల్లో పాక్ యుద్ధ విమానాలు

సరిహద్దుల నుండి ఉగ్రవాద శిక్షణ శిబిరాల తరలింపు

2



## అమాయకులపై ఉగ్ర దాడులు

### కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండిరచింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, ..మిగతా 2లో



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకు కార్పొరేటర్లు

25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు

**హైదరాబాద్ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా ..మిగతా 2లో

## కేసీఆర్‌ను చూడాలె.. ఆయన మాట వినాలే

జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

బాధితులకు అండగా గులాబీ జెండా

వరంగల్ సభ ఏర్పాట్లను ప్రవేశించిన కేటీఆర్



**వరంగల్ ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా ..మిగతా 2లో

## టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య



53 చోట్ల కత్తిపోట్లకు గురైన నేత

అంత్యక్రియల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు మంత్రులు

హంతకులను వదిలేది లేదని హెచ్చరిక

**ఒంగోలు ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణ హత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయం లో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి హత్య జీర్ణించు కోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం. కరుడు కట్టిన నేరస్తులతో ..మిగతా 2లో



## అధికార దుర్వినియోగంతో... నటి జెత్వానిపై కేసు

పీఎస్ఆర్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**అమరావతి ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** నటి జెత్వాని కేసులో అరెస్ట్ అయిన ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముంబై నటి జెత్వాని కేసులో ఆమె, ఆమె తల్లిదండ్రులను పథకం ప్రకారమే ఆంజనేయులు అరెస్ట్ చేయించారని పోలీసులు తెలిపారు. ఆయన అప్పటిలో ఇంటెలిజెన్స్ బాస్‌గా ఉండటంతో ఆయన ఆదేశాలు మేరకే అక్రమ అరెస్టులు జరిగాయని, ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారమే ..మిగతా 2లో

## లోకేష్ మిత్రులకు... విశాఖలో 99 పైసలకే ఎకరం

తెరపైకి మంత్రి లోకేశ్ బినామీల డొల్ల కంపెనీలు

భూ పందేరాలపై విచారణ చేయించాలని కారుమూరు డిమాండ్




**అమరావతి ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన భూములను 99 పైసలకే డొల్ల కంపెనీ ఉర్సా క్లస్టర్స్‌కు కేటాయించడం వెనుక మంత్రి నారా లోకేష్, ఆయన బినామీలే సూత్రధారులని వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ..మిగతా 2లో

## ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదల చేసిన లోకేష్

అగ్రస్థానంలో మన్యం జిల్లా ఉండగా..

చివరి స్థానంలో అల్లూరి జిల్లా నిలిచింది



**అమరావతి ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు ..మిగతా 2లో

# ధరణి స్థానంలో రైతులకు మేలైన భూ భారతి చట్టం

### ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి



**నారాయణపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** భూ భారతి ద్వారా సాదా బైనామా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి తెలిపారు. ఈ కొత్త పోర్టల్ తో రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని వారు పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా బుధవారం నారాయణ పేట నియోజకవర్గంలోని ధన్వాడ, దామర గిద్ద , తహాసిల్దార్ల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ధరణిలో సాదా బైనామాల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కొత్త పోర్టల్ లో వాటికి పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని మండలాల్లోని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి సమస్యల దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు. భూ భారతిలో తహసిల్దార్ వద్దనే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇవి కూడా ఉచితంగానే పరిష్కారం అవుతాయని, ఎవరు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కింది స్థాయి నిర్ణయాన్ని పై స్థాయిలో అప్పీల్ చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ప్రస్తుతం అందరికి ఆధార్ కార్డులు ఉన్నట్టే ఇకపై ప్రతీ రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును కూడా అధికారులు ఇస్తారని ఆమె తెలిపారు. జూన్ 2 తర్వాత అధికారులే మీ మీ గ్రామాలకు వచ్చి ఇలాంటి సదస్సులు పెట్టీ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని ఆమె చెప్పారు. కొత్త చట్టం గురించి రైతులందరూ క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆమె కోరారు. కాగా ఇటీవలే వెలువడిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో దామరగిద్దకు చెందిన చెన్నారం అక్షయ 470 మార్కులకు గాను 469 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు ను సాధించడం పట్ల కలెక్టర్, ఎమ్మెల్యే ఆ విద్యార్థిని దామర గిద్ద సదస్సులో శాలువాతో సన్మానించి అభినందించారు. ఆయా సదస్సులలో ధన్వాడ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, దామరగిద్ద సింగల్ విండో అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, ధన్వాడ, దామరగిద్ద తహాసిల్దార్లు సింధుజ, జమీల్, ఎంపీడీవోలు సుదర్శన్, జయ లక్ష్మి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

### ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ చైర్‌పర్సన్ ప్రార్థన



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నేటి డిజిటల్ యుగంలో పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ చైర్‌పర్సన్ మణికొండ ప్రార్థన అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం హిమాయత్ నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో 'పుస్తకాల ప్రపంచం' అనే థీమ్‌తో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో పుస్తకాల స్టాల్ ఏర్పాటు చేశారు. పాఠశాలను సజీవ గ్రంథాలయంగా మార్చి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్రపతి నిలయంలో జరగనున్న ప్రత్యేక ప్రపంచ పుస్తక దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లభించిందన్నారు. ఈ సెషన్ లలో పుస్తక పఠనం ప్రాముఖ్యత, పుస్తక పఠనం–డిజిటల్ పఠనం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామ%శీ%జుల, ప్రిన్సిపాల్ రేఖా రావు పాల్గొన్నారు.

## పూడికతీత పనులను ప్రారంభించిన శ్రీవాణి



**రామంతాపూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని వరదనీటినాల పూడికతీత పనులను బుధవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రి వేళల్లో నాలాల్లో మట్టి ఇతర వ్యర్థాలను టిప్పర్ల ద్వారా తెచ్చి పారబోస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని వ్యర్థాలు నాలాలో పారబోస్తున్న వారి టిప్పర్లను ట్రాక్టర్లను జప్తు చేసి భారీ ఎత్తున జరిమానాలను విధించాలని ఆమె అధికారులకు సూచించారు. నాలా పూడికతీత పనులను తాను ప్రతిరోజు పరిశీలిస్తుంటానని అదేవిధంగా అధికారులు కూడా పర్యవేక్షించాలని పూడికతీత పనుల్లో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఇంజనీర్ నాగమణి, అసిస్టెంట్ ఇంజనీర్ శ్వేత, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, బిజెపి నేతలు నాగేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

### విద్యుత్ శాఖ - రైతు పొలం బాటను సద్వినియోగం చేసుకోవాలి

### ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి




**ముస్తాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో సోమవారం విద్యుత్ సమస్యలపై రైతులకు సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,ఏఈ విష్ణు తేజ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులో భాగంగా విద్యుత్ శాఖ– రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందని పేర్కొన్నారు.విద్యుత్ సమస్యలు లో వోల్టేజ్,లూజ్ లైన్, ట్రాన్స్ఫార్మర్స్ లో కానీ విద్యుత్ సరఫరాలో కానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మా దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా సొంతంగా విద్యుత్ పనులు చేస్తూ తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. రైతులు పొలం బాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నా కుటుంబాన్ని పరామర్శించిన డా.జితేందర్ జైన్



**డోర్నకల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన వ్యాపారవేత మున్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డాక్టర్ జితేందర్ కుమార్ జైన్ బుధవారం మున్సిపల్ కేంద్రంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అతి చిన్న వయసులో మున్నా మృతి చెందటం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ వ్యాయామాలు చేసుకోవాలని వారి వెంట మహేందర్ కుమార్ జైన్ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## సరస్వతీ ఆలయాన్ని ప్రారంభించిన బైరెడ్డి దంపతులు



**నందికొట్కూరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ జ్ఞాన సరస్వతిదేవి అమ్మవారినూతన ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి భారతమ్మ దంపతులు ప్రారంభించారు. బుధవారం పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ జ్ఞానసరస్వతి దేవి నూతన ఆలయాన్ని గ్రామ పెద్దలు కాటం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం చేయగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులను ఆహ్వానించి వేద పండితులు తెలకపల్లి రఘురామ శర్మ పర్యవేక్షణలో అర్చకులు నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బైరెడ్డి దంపతులచే ఆలయాన్ని ప్రారంభించి, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట చేయించారు. విద్యార్థులు, గ్రామ పెద్దలతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి తొలి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే నృత్య ప్రదర్శనను తిలకించారు. అనంతరం గుడి నిర్మాణ దాతలు కాటం వెంకట్రాంరెడ్డి సుదర్శనమ్మ, కాటం నికితరెడ్డి విగ్రహ దాతలు పైరెడ్డి భాను దీపా రెడ్డి ప్రశాంత్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కౌసల్య భాయ్, ఉపాధ్యాయ బృందం, కొనేటమ్మపల్లె రఘునాథ్ రెడ్డి, విద్యార్థి సంఘ నాయకుడు నాగరాజు గ్రామ గ్రామస్తులు బాల నారాయణ, సుబ్బారావు, దుబ్బన్న, కరీం, రంగడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండించిన తెలంగాణ జన సమితి

### టూరిస్టులకు రక్షణ కల్పించి స్వస్థలాలకు వెంటనే చేర్చాలి




**నాంపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని కమిటీ అధ్యక్షుడు ఎం నరసయ్య తెలిపారు. బుధవారం నాంపల్లి లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారికి, గాయాలైన వారికి ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాశ్మీర్లో చిక్కుకుపోయిన టూరిస్టులందరినీ వెంటనే తమ తమ స్వస్థలాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సుమారు 500 మంది కాశ్మీర్లో ఉన్నారని వారిని వెంటనే హైదరాబాద్ తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీసుకోవాలని నరసయ్య పేర్కొన్నారు. హోటలలో బిక్కుబిక్కుమంటూ ఉన్న ప్రయాణికులను ప్రత్యేక విమానాలలో తరలించాలని విజ్ఞప్తి చేశారు. నగర వ్యాప్తంగా కాశ్మీర్లో చనిపోయిన కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్జల్, జన సమితి నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, సురేష్ కుమార్, హనుమంత్ గౌడ్, భాష, రసూల్, మాణిక్యం, భాస్కర్, అశ్వక్, గోవింద్ సింగ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మతం ముసుగులో ఉగ్ర దాడి అమానవీయం

### ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు



**ఖమ్మం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జమ్ము కాశ్మీర్ పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 26 మంది భారతీయ పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన పాశవిక చర్యని ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈరోజు ఓ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం సృష్టించిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. 26 మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ కు చెందిన టెర్రరిస్ట్ గ్రూప్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెర్రర్ దాడికి యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందని. మతం ముసుగులో హిందూ మతం అడిగి మరీ హతమార్చడం అత్యంత ఆటవీక చర్యని అన్నారు. ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిదని. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుందని. జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కోసం ప్రభుత్వం కృషి చేయాలని. పౌరుల ప్రాణాలకు పగడ్బందీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మతం ముసుగులో భారత్ పై దాడులు చేసే వారి పట్ల భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి



**మద్దూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన జిల్లా లోని మద్దూరు మండలంలో నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలోని గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో రైతుల నుంచి స్వీకరించిన సమస్యల దరఖాస్తుల పరిశీలనకు కోస్గి, మద్దూరు మండలాల తహాసిల్దార్ల నేతృత్వంలోని రెవెన్యూ అధికారుల బృందం మద్దూరు తహాసిల్దార్ కార్యాలయంలో సమస్యల వారీగా దరఖాస్తుల పేపర్ వర్క్ చేస్తున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మద్దూరు తహాసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. సదస్సులలో వచ్చిన విరాసత్, హద్దుల సమస్యలు, అసైన్డ్, పేరు మార్పిడి, అన్నదమ్ముల భాగ పరిష్కారం లాంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను అధికారుల బృందం క్యాటగిరిల వారీగా,గ్రామాల వారీగా వేర్వేరు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆ తర్వాత వాటిని పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియను తదుపరి ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు ప్రారంభించాల్సి ఉంటుందనీ చెప్పారు. ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందన్నారు. గంట పాటు అధికారులకు కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. కోటి 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మద్దూరు సింగిల్ విండో కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ప్రత్యేక అధికారి యాదగిరి, తహసిల్దార్లు బక్క శ్రీనివాస్, అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నాచారంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

### విగ్రహాల ప్రతిష్టలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు



**నాచారం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నాచారం రాఘవేంద్ర నగర్ లోని సాయిబాబా దేవాలయంలో నూతనంగా అభయాంజనేయ స్వామి,నవగ్రహాల ప్రతిష్ట జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి పాల్గొన్నారు. దేవాలయంలో పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి, నవగ్రహాల ప్రతిష్ట చేయడం సంతోషకరమైన విషయమని ఆ దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మనసారా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, నరసింహ, దామోదర్ రెడ్డి , శ్రీశైలం యాదవ్, హరికిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉట్కూరు పీఎస్ పరిధిలో బార్డర్ చెక్ పోస్ట్

### తనిఖీ చేసిన ఎస్ఐ కృష్ణంరాజు



**నారాయణపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా లోకి పొరుగు రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బార్డర్లో ఏర్పాటు చేసిన సమీస్తాపూర్ చెక్పోస్టును ఎస్ ఐ కృష్ణంరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణపతి నాగదేవత ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**ఉప్పల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి నాగదేవత దేవాలయంలో బుధవారం ద్వాదశ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో భాగంగా ఉదయం 21 కలశాల నవ పండ్ల రసాలతో అభిషేకం, మంటపపూజ, కుంకుమ పూజ, లక్ష్మీ గణపతి రుద్ర హోమం, వేదోక్త ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి స్మార్త వేద పండితుడు ఘనపాటి బ్రాహ్మణపల్లి కృష్ణమూర్తి శర్మ వేద పండితులతో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సాయంత్రం పల్లకి సేవ పురవీధులలో ఊరేగింపులో భక్తులు పెద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సౌత్ స్వరూప నగర్ పెద్దలు భక్తులు సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమాన్ని నామా విశ్వనాధ్, కృష్ణయ్య, సోమ శంకర్, అనిల్ కుమార్, దిండి ప్రతాపరెడ్డి, శివప్రసాద్, మహేష్ కుమార్, భరత్, వెంకటేశ్వరరావు, పూర్ణచందర్, బర్ల కృష్ణ, శ్రవణ్ కుమార్ గౌడ్, నారాయణ, కన్నయ్య, ఉమాదేవి స్వప్న కవితా శాస్త్రి అరుణ తదితర సేవకులతో కార్యక్రమం విజయవంతం చేశారు. దేవాలయ అలంకరణ కలర్స్ వేసినటువంటి ప్రతాపరెడ్డికి, అన్నదానానికి జరిగిన ఖర్చులకు వివిధ రూపాలలో విరాళాలు ఇచ్చిన భక్తులకు ధర్మకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.



సేవకుడే నాయకుడు అనే నినాదంతో మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న కెవిల్ఆర్ జన్మదిన వేడుకలు మహేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు కోటగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధి రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
*-మహేశ్వరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):*

## వలిగొండలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**వలిగొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం కాశ్మీర్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమాయక ప్రజలకు మద్దతు తెలుపుతూ మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, కొప్పుల యాదిరెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన భారతీయ జనతా పార్టీ మండల జిల్లా నాయకులు మండల పదాధికారులు కార్యకర్తలు పాల్గొని ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

## ఫిజియోథెరపీతో దీర్ఘకాలిక నొప్పులు మాయం

### ఫిజియోథెరపిస్ట్ అబ్దుల్ వాజిత్



**నాంపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఫిజియోథెరపీ ద్వారా దీర్ఘకాలిక నొప్పులు నయమవుతాయని ఫిజియోథెరపిస్ట్ అబ్దుల్ వాజిత్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం లోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఆధ్వర్యంలో, కీళ్ల, ఎముకల వైద్య నిపుణుల సూచనల ప్రకారం అవసరమైన ప్రజలకు అవసరం మేరకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని తెలిపారు. సర్జరీ కంటే ముందు, సర్జరీ అనంతరం, మోకాళ్ళ మార్పిడి తర్వాత, శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి, నడుము నొప్పి, తదితర నొప్పులు ఉన్నవారికి ఫిజియోథెరఫీ చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ముఖ పక్షవాతం సంక్రమించిన వారికి సైతం ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రమాదవశాత్తు కాళ్లు చేతులు విరిగిన వారికి ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కీళ్ల, శరీరంలోని నొప్పులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. గత అక్టోబర్ నెలలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాజీత్ హుస్సేన్ ఫిజియోథెరపీ విభాగాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు 20 మంది వరకు ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు.

## గోదాముల ముందు బారులు తీరిన ధాన్యం లారీలు

### హమాలీల కొరతతో

### ఐదు రోజులుగా రైతుల ఇబ్బందులు



**ముస్తాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం నామాపూర్ గోదాముల ముందు ఐదు రోజులుగా వరి ధాన్యంతో 25 పైగా లారీలు బారులు తీరాయి. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో గోదాం ఇంచార్జ్ అధికారి చిట్టి బాబు ను ఆరా తీయగా హమాలీల కొరత ఉందని, పెద్దపెల్లి జిల్లా నుండి హమాలీ లు రాగానే ధాన్యం దిగమతులు వేగవంతం చేస్తామని తెలిపారు. వారం క్రితం అకాల వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని, గోదాం ల వద్ద నిలిచిపోయిన ధాన్యంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారని, మహిళా సంఘాల ద్వారా ధాన్యం సేకరిస్తున్న ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని పేర్కొన్నారు. ధాన్యం ఆన్ లోడ్ వేగవంతం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన బాట చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యండి. జహంగీర్, పర్దిపేట వెంకటేష్, దుర్గాప్రసాద్, తుమ్మనపల్లి శేఖర్ చారి, ప్రవీణ్ కుమార్, రాములు, శరత్ పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన పాకాల వైస్ ఎంపీపీ చిటిపి రాళ్ల

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రగిరి ఎమ్మెల్యే



**చంద్రగిరి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల దినసరి కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న టిడిపి కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ చిటిపిరాళ్ల చెన్నకేశవరెడ్డిని, అనుచరులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీ కండువా కప్పి బుధవారం టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. భారీ బాణ సంచా పేల్చి స్వాగతం పలికి, శ్యాలువ కప్పి, గజమాలతో చంద్రగిరి ఎమ్మెల్యేని సత్కరించారు. పార్టీలోకి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పరంధామ నాయుడు, జెసిపి బాబు రెడ్డి, లంకిపల్లి చినబాబు, ప్రతాప్, రవి లను టిడిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆహ్వానించారు. గత ఐదు సంవత్సరాల పాలనలో ఎన్నో ఇబ్బందికర పరిస్థితులను చూశా..కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లో చేసిన అభివృద్ధిని చూశానని పాకాల వైస్ ఎం.పి.పి చెన్నకేశవుల రెడ్డి అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకిత భావం చూసి ఆకర్షితుడనై టిడిపి పార్టీలో చేరుతున్నాని చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. పులివర్తి నానితో పాటుగా కలసి ప్రజా సేవ చేయాలని చెన్నకేశవరెడ్డి నిర్ణయించుకున్నాన్ని తెలియజేశారు. పాకాల నుండి బైనపల్లి వరకు ఉన్న గ్రామాలలో కర్పూర హారతులు, గజమాలలు, భారీ బాణాసంచాలతో కూటమి నాయకులు స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వ పాలన పై నమ్మకం, నా పై ప్రేమతో పార్టీలోకి వచ్చినందుకు చెన్నకేశవరెడ్డికి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. వర్గాలు వీడి, ఒకటిగా చేరి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేద్దాం. దానికి మీ అందరి సహకారం అవసరం అని అన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేస్తూ ప్రజలతో మమేకమై పాలన కొనసాగిస్తాం అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల బకాయిలు చెల్లించండి

### వృకాస జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** గత ఎనిమిది వారాల ఉపాధి హామీ కూలీల పెండింగ్ డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని సూగురు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఐదు నుంచి 8 వారాల ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించలేదన్నారు. గత రెండు నెలలుగా ఉపాధి హామీ కూలీలు గ్రామాల్లో ఎర్రటి ఎండలో తమ పనిచేస్తున్నారని తెలిపారు. మరోపక్క పెరిగిన ధరలతో రోజువారి అవసరాలు తీరక కూలీలంతా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసి కూలీ డబ్బులు ఎనిమిది వారాల నుంచి పెండింగ్‌లో ఉండడం దుర్మార్గమని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని, పేద ప్రజలు కొంటున్న వంటగ్యాస్ సిలిండర్ల ధరలను పేదలపై భారాలను పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిన మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీలకు కూలి ఎందుకు పెంచరని ఆయన దుయ్యబట్టారు. 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు చెల్లించాలని, వ్యవసాయంలో పని దినాలు తగ్గినందువల్ల ఉపాధిలో ప్రతి కుటుంబానికి వంద రోజులు కాకుండా ప్రతి మనిషికి వందరోజుల పని కల్పించాలని ఉపాధి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు మంచినీళ్ల సౌకర్యం, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత గల అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఉపాధి హామీ కూలీల పెండింగ్ డబ్బులు ఖాతాలో జమ చేయకుంటే త్వరలోనే ఎంపీడీవో ఆఫీస్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దేవన్న శ్రీరంగాపూర్ మండల కార్యదర్శి జయరాములు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పోలీసులకు సమస్య వుంటే తన దృష్టికి తీసుక రండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**వరంగల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు ఆర్మడ్ రిజర్వ్ తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్న సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు సిబ్బంది సమస్యల పరిష్కరం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకోవడంతో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని కావున వ్యక్తిగత శ్రద్ధతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని విజ్ఞప్తి చేశారు. మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా సంబంధిత అధికారుల దృష్టి కి తీసుక వెళ్లాలని కోరారు. వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరించబడుతాయని మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్ ఏ ఎస్పీ మనన్ భట్ ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య సురేంద్రతో పాటు ఆర్.ఐ పాల్గొన్నారు

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూ భారతి: మేఘారెడ్డి




**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వం కొన్ని లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో హామీ మేరకు బంగాళా ఖాతంలో వేయడం జరిగిందని ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే భూ భారతి చట్టం తీసుకు రావడం జరిగిందని శాసన సభ్యులు మేఘారెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి రైతువేదిక, శ్రీరంగాపూర్ మండలంలోని కామన్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం – 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళ ఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదన్నారు. దాదాపు 9.5 లక్షల సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని స్పష్టం చేశారు. అదేవిధంగా విశ్రాంత ఐఏఎస్ మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయించడం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఏ ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని, అర్హులైన పేద ప్రజలకు తప్పకుండా మంజూరు అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు 425 నుండి 600 చదరపు అడుగులో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లు పడుతుందన్నారు. లేనిపక్షంలో పేద ప్రజలు అనవసరంగా అప్పుల బారిన పడిపోతారని సూచించారు. జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో 74 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ. 10 వేల కోట్ల వ్యయంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీరంగాపూర్ దేవాలయ పరిధిలో పర్యాటక అభివృద్ధి కోసం150 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీరంగాపూర్ డ్యామ్ కింద ఉన్న ఇళ్ల ముందు డ్యాం నీళ్ళు వస్తున్నాయని త్వరలోనే ఒక పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు. భూ భారతి చట్టం గురించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడి ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మీ, శ్రీరంగాపూర్ తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవీందర్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ ముస్తాబాద్ లో కొవ్వొత్తుల ర్యాలీ



**ముస్తాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అనంత్ నాగ్ జిల్లా పహల్ గావ్ లో హిందువులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాశ్మీర్ పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన సంఘటనను నిరసిస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అంజా గౌడ్ ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి కలగాలని శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలు భూతల స్వర్గం లాంటి కాశ్మీర్ వెళ్లిన పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను మట్టుపెట్టేవరకు భారత సైన్యం నిద్ర పోదని పేర్కొన్నారు. హిందువులే లక్ష్యంగా కాల్చి చంపిన ఉగ్రవాద దుశ్చర్యలను నిరసిస్తూ ఉగ్రదాడిలో చనిపోయిన అమాయక ప్రజలు వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై బిజెపి మాత్రమే స్పందించాలా మిగతా పార్టీలలో హిందువులు లేరా, ఉంటే ఇంత ఘోరం జరిగిన స్పందించకపోవడం బాధాకరమన్నారు. మతం అడుగుతూ హిందువులం పై దాడి చేస్తే మనమంతా చూస్తూ ఊరుకోవాలా దయచేసి హిందూ సమాజం నిద్రమత్తు నుండి మేల్కోవాలన్నారు. ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ హిందువులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అంటేనే ఉగ్రవాదులకు ఉచ్చ పడేలా చేస్తారని తెలిపారు. భారతదేశ ప్రజలు శాంతిని కోరుకుంటారని, ఇలాంటి వారిపై దాడులు జరిపే వారిని దేవుడు తప్పకుండా శిక్షిస్తాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, నరేష్, క్రాంతి, శ్రీనివాసరావు, కొల కృష్ణ, రమేష్ రెడ్డి ఏళ్ల గిరిధర్ రెడ్డి, మెంగని మహేందర్, బాల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, చీకోటి మహేష్, ఎదునూరి గోపి, అనిల్, ప్రభాకర్ రెడ్డి, విజయ్, తిరుపతి పద్మ, మహేశ్వరి, కాల్వ బాలాజీ, రాజు, శ్రీకాంత్, నందు, సంతోష్, పార్టీ శ్రేణులు తదితరులు.



సంగారెడ్డి జిల్లా రాంరెడ్డి పేట్ గ్రామానికి చెందిన తండ్రిపుట్టి గంగారాం తల్లి కల్పన కుమార్తె సింధు బాచేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతూ జాతీయ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పథకం కింద అర్హత సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సన్మానం నిర్వహించారు.
*-నిజాంపేట్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):*

## రైల్వే స్టేషన్ లో రన్నింగ్ రూమ్ ల పరిశీలన

### రైల్వే ఏ డి ఆర్ ఎం ఆర్ గోపాలకృష్ణన్



**డోర్నకల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఇండియన్ రైల్వేలో లోకో పైలట్, ట్రైన్ మేనేజర్లు, అసిస్టెంట్ లోకో మేనేజర్, రైల్వే శాఖలో కీలక పాత్ర పోషిస్తున్న రైళ్ళను సురక్షితంగా సమయానికి నడిపించడంతో ముఖ్యపాత్ర పోషిస్తున్న వారికి ఇండియన్ రైల్వే రన్నింగ్ సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు ఒక ప్రతిష్టమేనా విధానాన్ని అనుసరిస్తూ డోర్నకల్ లో విశాలవంతమైన సౌకర్యాలు ఉన్న రన్నింగ్ రూములను గోపాలకృష్ణన్, తన సిబ్బందితో కలిసి సందర్శించారు. మీడియా సమావేశంలో ఏ డి ఆర్ ఎం గోపాలకృష్ణన్, మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో ఒక ప్రాముఖ్యత గల సదుపాయం డోర్నకల్ జంక్షన్ వద్ద రన్నింగ్ రూమును సికింద్రాబాద్ డివిజన్ చెందిన 52 పడకలతో విశాలవంతమైన రన్నింగ్ రూమ్ లను ఏర్పాటు చేశామన్నారు. డివిజన్లోనే అతి పెద్దదిగా పేరుగాంచిన ఈ రన్నింగ్ రూమ్ ను సుమారు 75 పైగా రన్నింగ్ సిబ్బంది వినియోగించుకుంటున్నారని తెలిపారు. రెండు పడకల గదులతో వ్యక్తిగత సౌకర్యాన్ని కల్పిస్తూ సౌకర్యవంతమైన విశ్రాంతి పొందేలా రూములు ఉన్నాయని తెలిపారు. మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక వసతి కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎం చైతన్య, దివాకర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా ర్యాలీ

### రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న నేతలు

### జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు నిరసన



**తూప్రాన్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా హిందూ ధార్మిక సంస్థలు భారీ ర్యాలీ నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు హిందూవులు స్వచ్ఛందంగా పాల్గొని జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు నిరసన తెలిపారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్ లో హిందూ సోదరులపై జరిగిన క్రూరమైన సంఘటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం తూప్రాన్ మహంకాళి దేవాలయం నుంచి చేతికి నల్ల రిబ్బన్ లు కట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులందరూ ఏకమై నిరసన ప్రదర్శనలో భాగస్వాములయ్యారు. తూప్రాన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జీ.శివానందం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, బండారు దుర్గారాజు యాదవ్, స్వర్గం వెంకట నారాయణ, తాటి విఠల్, కే.వేణుగోపాల్, భాస్కర్, రామునిగారి మహేష్ గౌడ్, అర్. అశోక్ కుమార్ గౌడ్, ఆదెపు మధుసూదన్, బొంది రమేష్ గౌడ్, దోమలపల్లి ఆంజనేయులు, మామిండ్ల శ్రీశైలం, నాగులపల్లి సిద్ధిరాములు యాదవ్, పోల శ్రీనివాస్ గుప్త, కోడిప్యాక సంతోష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూలో ఉగ్ర దాడి అమానుషం

### ఐఎఫ్ టియు జాతీయ కన్వీనర్ షేక్ షావలి



**జవహర్ నగర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జమ్మూకశ్మీర్ లోని, పహల్గాం, బైసారన్ లో మంగళవారం పర్యాటకులపై లష్కర్ ఏ తోయిబా అనుబంధ సంస్థ రెసిస్టేన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థ జరిపిన కాల్పులను భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి నేడొక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 28 మందిని పొట్టన పెట్టుకొని, 20 మంది తీవ్ర గాయలకు కారణమైన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలు ఏ రూపంలో ఉన్న తీవ్రంగా ఖండించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేశారు. మతం ముసుగులో ఇలాంటి అమానుష, దుర్మార్గమైన రెచ్చగొట్టే చర్యలతో ఉన్మాద, పైశాచిక దాడులకు పాల్పడుతున్న ఉగ్ర మూకలకు వ్యతిరేకంగా యావత్ ప్రజానీకం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను అన్నిరకాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యాటకులకు సరైన భద్రతా సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన కేంద్ర మంత్రి అమిత్ షా నే నైతిక బాధ్యత వహించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



**అంబర్ పేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, చౌరస్తాలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పటేల్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన మెడికల్ క్యాంపును,కంటి చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ వేడుకల్లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్పొరేటర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజురాలో ఘనంగా పోషకుల సమావేశం

### ప్రధానోపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు



**లోకేశ్వరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మండలం రాజురా గ్రామంలో బుధవారం ఉపాధ్యాయులు,పోషకుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు (విద్యాభివృద్ధి పత్రాలు)ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధనతో పాటు, వారిని బావి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఈ సంవత్సరం పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు గురుకులాల్లో విద్యనభ్యసించేందుకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముత్తాగౌడ్, పాఠశాల చైర్మన్ సరస్వతి, దాసరి ప్రవీణ్,ముజాహిద్,అలీం, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో ఏకలవ్యుడి విగ్రహ ప్రతిష్ట

### గురు భక్తికి నిలువెత్తు నిదర్శనం

### ఏకలవ్యుడు: ఎమ్మెల్యే రామారావు పటేల్



**లోకేశ్వరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** గురుభక్తి,విలువిద్యకు నిలువెత్తు నిదర్శనం ఏకలవ్యుడని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన లోకేశ్వరంలో బుధవారం జరిగిన ఏకలవ్యుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువిద్యను నేర్పేందుకు గురువు ద్రోణాచార్యుడు తిరస్కరించినా, కఠోర దీక్షతో ఆయన మట్టి ప్రతిమను తయారుచేసి సకల విలువిద్యలను నేర్చుకున్న ద్రోణాచార్యుడి ప్రియశిష్యుడని గురుదక్షణగా తన బొటన వేలుని కోసిచ్చిన గొప్ప ఔన్నత్యం ఉన్న వ్యక్తి ఏకలవ్యుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆదివాసీలు ఎస్టీలు దేశ ప్రగతికి ముందు నడవాలని కోరారు. అనంతరం ఆయనను మండల ఎరుకల సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల కన్వీనర్ సాయన్న,నాయకులు రాజేష్ బాబు, శ్రీధర్,జై సాగర్ రావు,మంద భాస్కర్, శ్రీనివాస్,ఎరుకల కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### వరి కొనుగోళ్లను ప్రారంభించిన

### ఎమ్మెల్యే రామారావు పటేల్



**లోకేశ్వరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** శ్రీ మండల కేంద్రమైన లోకేశ్వరం తోపాటు మండలంలోని మన్మద్, ధర్మోర, వట్టోలి, నరసింహ నగర్ తండా, పుస్పూర్, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాలను ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ,దూరభారం తగ్గించేందుకు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి,పంటలను అమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని,ఏ గ్రేడ్ రకానికి రూ. 2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర సన్న రకానికి 500 బోనస్ ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ రత్నాకర్ రావు,వైస్ చైర్మన్ గంగాధర్ పటేల్, ఏపీఎం మల్లేష్,భాజపా మండల కన్వీనర్ సాయన్న,నాయకులు లక్ష్మీపురం నారాయణరెడ్డి, రాజేష్ బాబు,బద్దం గంగారెడ్డి,జై సాగర్ రావు,శ్రీధర్,మంద భాస్కర్, బాయమొల్ల భోజన్న,గన్ను వెంకట్ రెడ్డి, సంజీవ్ రెడ్డి,గంజాల గంగాధర్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సరస్వతి తదితరులు ఉన్నారు.

## మనోహరాబాద్ లో బిజెపి నిరసన ర్యాలీ



**మనోహరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కాశ్మీర్ లోని పెహల్గాంలో 28 మంది హిందువులను కిరాతకంగా చంపిన ఇస్లామిక్‌టెర్రరిస్టుల దుశ్చర్యకు నిరసనగా బుదవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో కోవొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి, మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సాదు సత్యనారాయణ, కొత్తూరి నర్సింలు, మండల సీనియర్ నాయకులు పాగాలా అజయ్, కొల్తూరి నరేష్ గౌడ్, కొత్తూరి మల్లేష్, హరిబాబు గౌడ్,కరాటే మల్లేష్, మామిళ్ళ ప్రణయ్, చాపల విజయ్, కిరణ్, రాజేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రితీష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, ఉసిరిక పల్లి రాజు, బాలకృష్ణ, కర్రె కనకరాజు, ప్రవీణ్ యాదవ్, పంది నవీన్, మంచి గిరీష్, కళ్లెం యాదగిరి, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం నారాయణపేట జిల్లాలోని మద్దూర్ మండలం జాదరావు పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సుల్లో రైతుల నుంచి వచ్చే సమస్యల వినతులను స్వీకరించాలన్నారు. సదస్సులో గ్రామానికి సంబంధించిన పహాని, పాత, కొత్త ఆర్ ఓ ఆర్, సేత్వార్ తదితర భూ రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. సదస్సు కి ఇప్పటి దాకా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా 26 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 14 దరఖాస్తులు అసైన్డ్ భూముల సమస్యలే ఉన్నాయని, మిగతా వాటిలో కొన్ని విరాసత్, మరికొన్ని పేరు మార్పిడి ల సమస్యలు ఉన్నాయని సిబ్బంది తెలిపారు. సాదా బైనామా లపై దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఉన్న ఖాతాలెన్ని అని కలెక్టర్ అడగగా 797 ఖాతాలు ఉన్నాయని డీ.టి. వాసుదేవ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, సర్వేయర్ అశోక్, రెవెన్యూ అధికారులు కమలాకర్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో 'టైమ్స్'విద్యార్థుల ప్రభంజనం




**భువనగిరి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని టైమ్స్ కార్పొరేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వంగ లిఖిత 468/470, బైపీసీ విభాగంలో ఇఫత్ కౌసర్ 436/440, సిఇసి విభాగంలో దీక్షిత 493/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ భాగంలో సిమ్రాన్ కుమారి 972/1000, బైపీసీ విభాగంలో విద్యార్థిని నిహారిక 979/1000, సిఇసి విభాగంలో విద్యార్థిని వినూత్న 980/1000 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆయా విభాగాలలో 900 మార్కులకు పైగా సాధించడం జరిగిందన్నారు. ఈ మేరకు బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బోటనీ వెంకన్న తోపాటు కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్, డైరెక్టర్ అమితేష్ రాయ్ లు మెమొంటెలు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోటని వెంకన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, సభ్యత, నైతిక విలువలతో కూడిన విద్యను మేము విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన లెక్చరర్లతో పాఠాలను బోధించడం,విద్యార్థుల కృషితోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ అవినాష్ రాయ్ మాట్లాడుతూ అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా విద్యార్థులు మంచి మార్కుల ను సాధించారని చెప్పారు. తమ కళాశాలలో విద్యార్థులు కష్టంతో గాక ఇష్టంతో చదువుతున్నా రని అందుకే మంచి ఫలితాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇదే తమ కళాశాల విద్యార్థుల విజయ రహస్యమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.స్వామి, మహమ్మద్ రఫీ,రమేష్, ఎం సునీల్ కుమార్,శ్రీనివాస్,పిట్టల అంజనేయులు, శిరీష, దీపిక, మౌనిక, మాటూరి ఆంజనేయులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించిన డెలివరీ బాయ్స్

- మై హోమ్ జువెలర్స్ లో సెక్యూరిటీ సిబ్బందిపై దాడి
- మై హోమ్ జువెలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేష్
- ఆరుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఇటీవల మియాపూర్ మదీనాగూడ మై హోమ్ జువెలర్స్ లో మధ్యాహ్న సమయంలో జెప్టో డెలివరీ బాయ్ సాగర్ డెలివరీ ఇవ్వడానికి వచ్చారు మై హోమ్ జువెలర్స్ లో సెక్యూరిటీ సిబ్బంది తనను ఆపి ఎవరికి డెలివరీ ఇస్తున్నారు అని అడగగా ఓటీపీ వచ్చేంతవరకు ఆగండి అని సెక్యూరిటీ సాగర్ కు తెలిపారు. ఓటిపి వచ్చిందని సెక్యూరిటీ కి చెప్పకుండానే లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు అయితే ఓటిపి రాకుండానే ఎలా వెళ్తారు అని సెక్యూరిటీ సిబ్బంది వాదించారు. డెలివరీ బాయ్ నేను ఓటిపి చెప్పాను కదా అని సెక్యూరిటీ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారు. అంతలోనే సాగర్ అనే డెలివరీ బాయ్ జెప్టో స్విగ్గి జొమాటోల నెట్వర్క్ గ్రూప్లో తనపై దాడి జరిగినట్టు చిన్న సమాచారాన్ని అందించాడు ముందుగా మరో ఐదు మంది అశోక్, గోవిందరాజు, సాయికుమార్ ,నరేంద్ర లు వచ్చి సెక్యూరిటీతో గొడవకు దిగారు. దీంతో ఇంతలోనే సమాచారం అందుకున్న డెలివరీ బాయ్స్ 100 నుంచి 150 మంది డెలివరీ బాయ్స్ మై హోమ్ జువెలర్స్ కి వచ్చి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేశారు. అంతేకాకుండా మూడు గేట్లకు తాళాలు వేసి బీభత్సాన్ని సృష్టించారు. అక్కడ ఏం జరుగుతుందో తెలియని భయానక వాతావరణం నెలకొంది. దీంతో మై హోమ్ జువెలర్స్ లో ఉన్న 2016 మంది బ్లాక్ ఓనర్స్ కిందకు దిగి చూసేసరికి డెలివరీ బాయ్స్ తాగి ఉన్నారని ఎంత చెప్పినా వినకుండా సెక్యూరిటీ పై దాడి చేశారని అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి డెలివరీ బాయ్ కి ఎంత నచ్చ చెప్పాలని చూసినా వినకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అయితే ఇది ఇలా ఉండగా ఇంత పెద్ద మై హోమ్ జువెలర్స్ లోనే సెక్యూరిటీ ఉండగా ఇంత బీభత్సాన్ని సృష్టిస్తుంటే ఇండివిడ్యువల్ గా ఉన్న ఇళ్లపై వీరి ప్రభావం ఏ మేర ఉంటుందో అని పలువురు ఆరోపిస్తున్నారు. వీరి ప్రవర్తనను నిరోధించకపోతే పెద్ద ప్రమాదమే ఉండబోనుందని మై హోమ్ జువెలర్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేష్ ఆరోపించారు . వీరి ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వము పోలీసులు చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని వీరు వెల్లడించారు. జొమాటో స్విగ్గి జప్టో వంటి సంస్థల యాజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి ఒక కోడ్ సిస్టన్ని ఏర్పాటు చేయాలి లేదంటే చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని మై హోమ్ జువెలర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. అసోసియేషన్ సభ్యులను సైతం హౌస్ అరెస్ట్ చేశారని దాదాపుగా నాలుగు గంటలకు పైగా మై హోమ్ జువెలర్స్ లో దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ఇప్పటికే హైదరాబాదులో 28 ప్రధాన గేటెడ్ కమ్యూనిటీలు ఉన్నాయని వారు స్పష్టం చేశారు. వీటిల్లో సెక్యూరిటీలకు అంటూ ఒక ప్రోటోకాల్ ఉంటుందని వాటి ద్వారానే లోపలికి పంపించవలసిన హక్కు సెక్యూరిటీలకు ఉంది కానీ ఎవరిని పడితే వారిని పంపించే అధికారం ఉండదు యజమాని అనుమతి తీసుకున్నాకనే వారిని లోపలికి పంపించవలసి ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా వేగంగా వాహనాలను నడుపుతూ రోడ్లపైనే వాహనాలను నిలిపివేసి డెలివరీ చేసేందుకు వెళుతున్నారు పార్కింగ్ ప్లేస్ లో వాహనాలను పెట్టి వెళ్లాలి అలాంటి సమయాల్లో కూడా సెక్యూరిటీ పై దురుసుగా ప్రవర్తిస్తున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంఎన్ రావు ఉమామహేశ్వర్ చౌదరి రామస్వామి మహేందర్ శ్రీకాంత్ సెక్యూరిటీ అధికారి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఆరు మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు మై హోమ్ జ్వేల్స్ సెక్యూరిటీ సిబ్బంది దాడి కేసులో మై హోమ్ హిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేష్ బాబు తోపాటు కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆరు మందిపై కేసు నమోదు చేశారు.

# భూ భారతిపై మధిరలో అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**మధిర, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అపరిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉండేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములపై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియతో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చేయడానికి చక్కని అవకాశం భూభారతి చట్టంతో రావడం హర్షనీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్ల య్ ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించా రని తెలిపారు. మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని,ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూ భారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. న్యాయబద్ధంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కోసం కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు,ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఒట్టి ప్రసంగాలతో ప్రజలను మభ్య పెడుతున్న కేంద్రం: సిపిఎం




**నారాయణపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జమ్మూకాశ్మీర్లో పర్యాటకులపై తుపాకులతో తెగబడి 28 మందికి పైగా అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు అండగా నిలబడాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు చేశామని, ఇక ఉగ్రవాదమే లేదని ఊకదంపుడు ఉపన్యాసాలతో దేశ ప్రజలను మభ్యపెడుతున్న కేంద్ర పాలకవర్గం ఇప్పటికైనా కళ్లు తెరవాలని ఉగ్రవాదం అంతమొందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదం అంతం రాజకీయ సమస్యతో ముడిపడి ఉన్నదన్న సంగతి గుర్తించాలన్నారు. నోట్ల రద్దు చేసాము, నల్లధనం దేశానికి రప్పిస్తాం, ఉగ్రవాదులకు నిధులు అందకుండా కట్టడి చేస్తాం వంటి మాటలు నీటి మూటలుగా మిగిలి పోతున్నాయి అన్న సంగతి ఉగ్రవాదుల దాడులే నిరూపిస్తున్నాయని అన్నారు. అమాయకులైన పర్యాటకులు టార్గెట్ చేసుకొని ఉగ్రవాదులు దాడి చేయడంపై తీవ్రంగా ఖండించారు. పర్యాటక ప్రాంతంలోకి ఉగ్రవాదులు ఏ విధంగా జొరబడ్డారో పాలక పెద్దలు ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా జమ్మూ కాశ్మీర్లో శాంతిని నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉగ్రవాద మూలాలు చూడకుండా పైపై సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తే ఉగ్రవాద ముప్పు నాశనం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, బల్ రామ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం ధర్నా



**అశ్వారావుపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అర్హత ఉన్న ప్రతి ఒకరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామస్థులు బుధవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, గ్రామ పంచాయతీకి ఇచ్చిన 4 ఇల్లులను కూడా రద్దు చెయ్యాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## పహల్గామ్ మృతులకు కొవ్వొత్తులతో నివాళులు



**ధర్మపురి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా విగ్రహం వద్ద గ్రామస్తులు కొవ్వొత్తులతో మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ కు వ్యతిరేకంగా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు సభను విజయవంతం చేయండి

### 27న జరిగే వరంగల్ సభకు భారీగా తరలిరండి



**మధిర, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ ఎలకతుర్తి క్రాస్ రోడ్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జడ్పీ మాజీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాయపట్నం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ప్రజా వ్యతిరేకతను చవిచూసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతు భరోసా, పెన్షన్ల పెంపు, కల్యాణ లక్ష్మి పథకం అమలకు నోసుకోలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరావు,చావా వేణు, తిమోతి,గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూభారతి పై అవగాహన సదస్సు

### హాజరు కానున్న మంత్రి పొంగులేటి

### జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్



**డోర్నకల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలు అవగాహన కార్యక్రమానికి డోర్నకల్ పట్టణ మండల ప్రజలు హాజరుకావాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ కోరారు, బుధవారం మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూభారతి చట్టం విధి విధానాలను ప్రజలకు వివరించేందుకు నేడు డోర్నకల్ మండలం గొల్ల చర్ల విజయ గార్డెన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరవుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి రెవెన్యూ శాఖ మంత్రి ??పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సాయం రఘురామ్ రెడ్డి. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారు. అన్ని గ్రామాల నుండి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పార్టీ అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు రైతులు యువజన నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని బత్తుల శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి రక్షణ

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని,ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని,దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఉండాలని ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు.ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పర్యాటకులపై ఉగ్ర దాడులు హేయమైన చర్య

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జమ్ము కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైనది వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పర్యాటకం కోసం కాశ్మీర్ వెళ్లిన మామూలు ప్రజలను అత్యంత పాశవికంగా హత్య చేయడం అమానవీయం. ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మరణించిన కుటుంబాలను కేంద్రం వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.

# చంద్రాజుపాలెం పంచాయతీ అధికారిగా అఫ్జల్



**బెల్లంకొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం పంచాయతీ అధికారి పదవి బాధ్యతలు చేపట్టిన మంజూర్ అఫ్జల్ బుధవారం మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, ఆనంద్ ఘనంగా శాలువా కప్పి సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన వైస్ ప్రెసిడెంట్ జే ఏ ఏసు పాదం, తమ్మిశెట్టి వెంకటగిరి, మణికంఠటు, నితీష్, గ్రామపార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం

**ధర్మపురి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణి స్త్రీలు బాలింతలకు వారి ఆరోగ్యం కోసం అవగాహన కల్పించారు.పోషణ పక్షం కార్యక్రమం ద్వారా గర్భిణి స్త్రీలు,బాలింతలకు చిన్నారులకు అవసరమైన పోషకాహారం అందజేశారు.బొమ్మరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో వార్షికోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు నీలం వరలక్ష్మి, అక్కపెల్లి వినోద, ఏఎన్ఎం లక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి శ్రీలత, ఆశ వర్కర్లు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**చింతూరు, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** చింతూరు ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్. బుధవారం ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి భరత్ అపూర్వ నిర్వహించారు. ఈసందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవారం 146 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు సంబంధించిన ఆరండర్ ప్యాకేజీకి 67 దరఖాస్తులు, భూ సమస్యలకు సంబంధించిన 10 దరఖాస్తులు, జీవన ఉపాధికి ఒక దరఖాస్తు, స్కూల్ అడ్మిషన్ కోసం ఐదు దరఖాస్తులు, ఇతరులు 63 దరఖాస్తులు రావడం జరిగిందని అదేవిధంగా వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బాలకృష్ణ, చంద్రశేఖర్, నరసయ్య, వెంకటేశ్వరరావు, నాగమణి, లక్ష్మీపతి, ఏపీవో జనరల్ జనార్ధన రావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం. రుక్మాండయ్య, ఎడియం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య,వెలుగు ఎపిడి దేగలయ్య, సివిల్ సప్లై ఏయంఓ విజయ భాస్కర్, తాసిల్దార్ యస్. చిరంజీవి, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

### తాహసిల్దార్ అష్రిపున్నిసా బేగం




**బెల్లంకొండ, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని మండల తాహసిల్దార్ అష్రిపున్నిసా బేగం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చంద్రాజుపాలెంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెట్ట మెదటి సారిగా చేపడుతున్న భూ రిసర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో రైతులతో కలిసి తాహసిల్దార్ పర్యటించారు. అనంతరం అయన మాట్లాడుతూ చంద్రాజుపాలెం రెవెన్యూలో రైతులకు పలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయెగ పడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, లింక్ డ్యాక్మెంట్లు, రిజిస్ట్రేషన్ స్టాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అష్రిపున్నిసా బేగం, డిప్యూటీ తాహసిల్దార్ ,సర్వే డీటీ జానీ బాషా మండల సర్వేయర్‌లు, టీడీపీ నేతలు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, ఓర్చు ఆనంద్, తమ్మిశెట్టి వెంకటగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, గ్రామ ప్రజలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండించండి : కాంగ్రెస్ సేవాదళ్




భువనగిరి, ఏప్రిల్ 23(నిఘా న్యూస్): భువనగిరి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ జిల్లా సేవాదల అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షులు చప్పిడిశిరీష మార్కెట్ డైరెక్టర్ తాడూరి నరసింహ గుర్రాల శ్రీనివాస్ ముదిరాజ్ చిన్నగారి బలరాం తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్, అరిజోనా విశ్వవిద్యాలయం మధ్య ఒప్పందం



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అనురాగ్ విశ్వవిద్యాలయం, అరిజోనా స్టేట్ విశ్వవిద్యాలయం మధ్య కీలక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. విద్యార్థులు కంప్యూటర్ సైన్స్,ఇంజనీరింగ్, వ్యాపారం, మేనేజ్ మెంట్ వంటి రంగాల్లో బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీలను సాధించే అవకాశం పొందుతారు.భారత్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ కాలేజీలో విద్యార్థులు తమ చదువును ప్రారంభించి, తర్వాత అమెరికాలోని ఏఎస్ యూలో తమ డిగ్రీని పూర్తి చేయవచ్చు. అనురాగ్ విశ్వవిద్యాలయం చైర్మన్ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం తక్కువ ఖర్చుతో, ఉన్నత నాణ్యత కలిగిన అంతర్జాతీయ విద్యను అందించాలనే తమ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. గ్లోబల్ పార్టనర్‌షిప్ డెవలప్‌మెంట్, ఏఎస్‌యూ సీనియర్ డైరెక్టర్ క్రిస్ జాన్సన్ మాట్లాడుతూ ఈ సహకారం అనురాగ్ విశ్వవిద్యాలయం, ఏఎస్‌యూని భారతీయ విద్యార్థులకు తక్కువ ఖర్చుతో,అత్యుత్తమ విద్యను అందించే విశ్వవిద్యాలయాలుగా నిలిపి విద్యార్థుల గ్లోబల్ విజయానికి బాటలు వేస్తుందన్నారు.

# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**మధిర, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు గత నెల 23 న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి,వారి ఇంటికి స్వయంగా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని,అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు.సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని,మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మధిర తహశిల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూ భారతిపై అవగాహన సదస్సు




**మోత్కూరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై గురువారం నిర్వహించే ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు ఇంచార్జి తహశీల్దార్ ఎం.ఉపేందర్ విలేకరులకు తెలిపారు.మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు,న్యాయవాదులు,మేధావులు, ఎన్ జి ఓ సంఘాల ప్రతినిధులు,ఆయా కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థి ప్రభంజనం



**మోత్కూరు, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** ఇంటర్ ఫలితాల్లో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి మెరుగు మదన్ ద్వితీయ సంవత్సరంలో 988 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. 10వ తరగతిలో పాఠశాలలో చదివిన మదన్ పట్టుదలతో చదివి కళాశాలలో 988 మార్కులతో టాపర్ గా నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ ఓ. సత్యనాథ్ అభినందించారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**టేకులపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు. ఇంగ్లీష్, లెక్కలు సబ్జెక్ట్ ల్లో ప్రాక్టీస్ చేసుకునే విధంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలను పంపిణీ చేశారు. ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా కో –ఆర్డినేటర్ ఎం.జ్యోతి రాణి, ఇన్చార్జి హెచ్ఎం జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్, అంగన్వాడీ టీచర్స్ విజయ లక్ష్మి, విజయ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్‌గా కాకరపల్లి



**జగ్గంపేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా గతంలో చైర్మన్ గా పనిచేసిన కాకరపల్లి కామేశ్వరరావు విజయం సాధించారు. ఆయన ప్యానెల్ లోని ఎనిమిది మంది డైరెక్టర్లు విజయం సాధించారు. చైర్మన్ గా విజయం సాధించిన కాకరపల్లి కామేశ్వరరావును పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలలో మార్పు వచ్చేంతవరకు పోటీ చేస్తూనే ఉంటాను

### నిజాయితీ నిస్వార్థపరులకు ఓటు వేయాలని విజ్ఞప్తి



**దమ్మాయిగూడ, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ జరిగే ఉప ఎన్నికల బరిలో దమ్మాయిగూడ నివాసి అయిన కంటే సాయన్న రాజ్యసభ ఎన్నికల బరిలో నిలబడడం ఒక మార్పుకు నిదర్శనం అంటున్నారు. కంటే సాయన్న తెలిపిన వివరాల ప్రకారం రాజకీయాల్లో మార్పు కోరుతున్న వ్యక్తులలో తాను ఒకరినని ప్రజలు నీతి నిజాయితీ గల వ్యక్తులను ఎప్పుడు ఎన్నుకుంటారో రాజకీయాల్లో అప్పుడు మార్పు వస్తుందని, ఇప్పటివరకు పార్లమెంట్ మెంబర్ గా 5సార్లు పోటీ చేయడం జరిగిందని, శాసనసభకు 7సార్లు పోటీ చేశానని, కెసిఆర్ రెండవసారి పోటీ చేసినప్పుడు ఆ నియోజకవర్గంలో నేను శాసనసభ్యునిగా పోటీ చేశానని అక్కడ నాకు మూడో స్థానం దక్కిందని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీగా 8 సార్లు పోటీ చేశానని, ప్రస్తుతం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సంబంధించిన ఉపఎన్నిక రాజ్యసభ బరిలో ఉన్నానని దీనిలో నా పోటీ ప్రజాస్వామ్యం బద్ధంగా ఉంటుందని ప్రజాస్వామ్యం విలువలు కాపాడే దిశగా నా మార్పు ఉంటుందని ప్రజలు నాయకులు మార్పు కోరుకున్నట్లైతే నా గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. ఎన్నిసార్లు పోటీ చేసిన నాకు ఎలాంటి నిరాశ లేదని ప్రజలలో మార్పు వచ్చేంతవరకు నా పోటీ కొనసాగుతూనే ఉంటుందని, ఏ పార్టీ నాకు మద్దతు ఇవ్వకున్నా ఏ పార్టీ టికెట్ ఇవ్వకున్నా నా పయనం ప్రజల మార్పు కోసమేనని మార్పు వచ్చేంత వరకు విశ్రాంతి లేకుండా నా పయనం కొనసాగుతుందని నిస్వార్థంగా నిజాయితీగా గెలిచేంత వరకు నా పోరాటం రాజకీయంగా కొనసాగుతూనే ఉంటుందని ఆయన దిమా వ్యక్తం చేశారు.

# పోలవరం కాలువ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల



**కిర్లంపూడి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పికేజీ 3 పనులను బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడుతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం పనులు జరుగుతున్న తీరును ఇంజనీర్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉదయం నుంచి ఏలేరు ఎడమ కాలవ పనులు పరిశీలిస్తున్నామని ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక టార్గెట్ పెట్టారని 2025 జూన్ నాటికి పోలవరం ఎడవకాల ద్వారా రైతులకు నీళ్లు అందించాలని సంకల్పంతో పనులు వేగవంతం చేయడం జరిగిందని అందులో భాగంగా బుధవారం ఇక్కడ కి రావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తాళ్లూరు లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందించేందుకు సిమెంట్ పైపులను ఉపయోగించే వారిని ఆ పైపులు పూర్తిగా పాడవడంతో 31 వేల ఎకరాల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అనేకసార్లు విన్నవించుకున్నారని వాటిని కూడా తొందర్లో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉటా నాని బాబు అడపా భరత్, బో దిరెడ్ల సుబ్బారావు, జగ్గంపేట డిసి నీలం శ్రీను, కాట్రావులపల్లి డిసి కంటే రామారావు, అడబాల వెంకటేశ్వరరావు,మంగ రౌతు రాము, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతిపై పీర్జాదిగూడలో అవగాహన సదస్సు

**పీర్జాదిగూడ ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఎంతోమంది మేధావులు నిపుణులు అనుభవజ్ఞులు లీగల్ ఎక్స్పర్ట్స్ ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజలకు రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ భూభారతి చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం మేడిపల్లి మండలంలోని పిర్జాదిగూడ గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్యతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి పరుస్తూ తెలిసి తెలియక జరిగిన తప్పులను సవరించే ఆప్షన్ ఈ భూ భారతిలో ఉందని ఆర్డీవో కు అధికారాలు ఈ చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ఈ భూభారతిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.

## నేడు విశాఖకు చంద్రబాబు రాక



**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేడు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్ ఉగ్రదాడిలో చనిపోయిన విశాఖపట్నం రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి మృతదేహానికి ఎయిర్ పోర్ట్ లో నివాళు లర్పించనున్నారు. చంద్రమౌళి కుటుంబాన్ని కలిసి సానుభూతి తెలియజేయనున్నారు కాగా చంద్రమౌళి అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## శంషాబాద్‌లో జాబ్ మేళా

### సిద్దు రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నిరుద్యోగ యువతీ యువకుల కోసం కందకట్ల సిద్దు రెడ్డి శంషాబాద్ మున్సిపాలిటీ పరిది లోని శాతంరాయి లోగల రాజమహల్ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. యువతి యువకులు ఇలాంటి జాబ్ మేళాలను వినియోగించు కోవాలన్నారు. దాదాపు ఐదు మంది నిరుద్యోగులు,ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. సుమారు 500మంది ప్రతిభ కనబరిచి ఆయా పరిశ్రమలలో జాబ్ కు ఎంపికయ్యారు.ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే నియామక పత్రాలు ఇచ్చారు. అనంతరం జాబ్ మేళా అప్ ను ఆవిష్కరణ చేశారు. నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశలు అందించే ఇలాంటి జాబ్ మేళా నిర్వా హకులను సిద్ధులు రెడ్డిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. నిరుద్యోగులు ఈ సదా అవకాశాన్ని వినిగించిన తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు స్థానిక ప్రజాప్రతినిధులు సిద్దు రెడ్డి బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా డైయిరీతో మహిళల అభివృద్ధి



**మధిర, ఏప్రిల్ 23(నిఘా న్యూస్):** మహిళలను పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చేసేందుకే ఇందిరా డైయిరీని ఏర్పాటు చేయటం జరిగిందని డిఆర్ డిఎ అదనపు పీడి నూరుద్దీన్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డైయిరీ పాడి గేదెలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరా మహిళా డైయిరీ పథకంలో సభ్యత్వం వాటాధనము చెల్లించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి సభ్యులు అందరికి సబ్సిడీ ద్వారా పాడి గేదలు అందించడం జరుగుతుందన్నారు.గేదెల పాలను అమ్ముకొని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సిఎమ్ భట్టీ విక్రమార్క మల్లు ప్రత్యేకమైన దృష్టి సారించడం జరిగిందన్నారు.మధిర నియోజకవర్గంలోని మహిళలను అభివృద్ధి పదంలో నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం నుంచి రెండు పాడి గేదలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి సభ్యురాలికి 80 శాతం సబ్సిడీతో రెండు పాడి గేదలు ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒక్కొక్క యూనిట్ విలువ రెండు లక్షల రూపాయలు ఉన్నదని తెలిపారు. మహిళలందరూ పాడి గేదెలను తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ప్రతి మహిళా లక్షధికారులు కావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో ఇందిరా మహిళా డైయిరీ ఏపిఎం జంగం లక్ష్మణరావు,మధిర మండల ఏపీఎం మామిళ్ళ శ్రీనివాసరావు, దెందుకూరు పంచాయతీ సెక్రెటరీ నాగేంద్రబాబు,ఇందిరా మహిళ డైరీ అధ్యక్షురాలు కంటిపూడి అన్నపూర్ణ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, గ్రామ పెద్దలు గుర్రం రామారావు,నన్నేబోయిన గంగరాజు, సెర్ప్ సిబ్బంది సీసీలు కోటేశ్వర్ రెడ్డి, భారతి, రమాదేవి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో కొవ్వొత్తుల ర్యాలీ

### జనసేన కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం






**కోరుకొండ, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తీవ్రంగా ఖండించారు.పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా రాజానగరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుండి కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి భారీ ర్యాలీ చేయడం జరిగింది. రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో కాశ్మీర్లో ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులు ర్యాలీతో నివాళులర్పించారు. పాకిస్తాన్ తీవ్రవాదం నశించాలి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పెహల్గామ్ లో ఉగ్ర దాడి లో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు, ఉగ్రవాది చర్యలకు పాల్పడిన వారందరూ సిగ్గుపడాలని, ఎన్డీఏ ప్రభుత్వం కాశ్మీర్ ను అభివృద్ధితో పునర్వైభవం కోసం పాటుపడుతుంటే తీవ్రవాదులు మాత్రం ప్రజలను భయ భ్రాంతులకు గురి చెయ్యాలని అనుకోవడాన్ని ఖండిస్తున్నానన్నారు. చరిత్ర చూసుకుంటే హింస ద్వారా సాధించేది ఏమీ లేదని, ఉగ్ర దాడులతో ఎన్డీఏ ప్రభుత్వాన్ని భయపెట్టడాన్ని వారి అవివేకాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కచ్చితంగా ఉగ్ర దాడులకు ప్రతి చర్య ఖచ్చితంగా ఉంటుందన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



## దీనిబంధు కాలనీలో రోడ్డు పనులకు భూమి పూజ

### ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ధీనబంధు కాలనీలో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశు ద్ధితో పని చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కాలనీ అధ్యక్షుడు ఎం.మహేందర్ నాయక్, నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవరెడ్డి, వెంకటేశ్వరశెట్టి, దత్తులూరి అశోక్, వార్డ్ మెంబర్ వెంకటయ్య, మహేష్, ఇబ్రహీం, సత్తిరెడ్డి, అనిల్, లక్ష్మయ్య, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో ఘనంగా గంగమ్మ బోనాలు

### రంగశాయిపేట నెత్తిపై బోనం ఎత్తిన ఆడపడుచులు

### గంగమ్మకు బోనం అప్పజెప్పిన మహిళ



**వరంగల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** నగరంలోని రంగశాయి పేటలో గంగమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గతేడాది బెస్తం చెరువు వద్ద గంగమ్మ తల్లికి ఆలయాన్ని నిర్మించి ప్రతిష్టాపన ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం . గంగమ్మ జాతర ఉత్సవాలతో పాటు, బోనాల పండుగను కన్నుల పండుగా జరుపుకున్నారు. ఆలయ కమిటీ, గంగపుత్రుల ఆధ్వర్యంలో పూజా సామాగ్రితో ఆలయానికి చేరుకున్నారు. గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంబించారు. వైదిక పర్యాహవచనము, మండపారాదనలు గంగమ్మ తల్లికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం హెూమాలు చేసి అమ్మవారిని అలంకరించారు. భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం మంత్ర, పుష్పతీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. రంగశాయిపేట నుండి వివిద కాలనీల భక్తులు బోనాలతో గంగపుత్ర సంఘం వద్దకు వచ్చి డప్పుచప్పుళ్ళు, కళాకారుల విన్యాసాల మధ్య గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాం ప్రదాయం ప్రకారం బోనాలకు వల వేయటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు గుండు చందనపూర్ణచం దర్. ఈదురు అరుణ విక్టర్, పీఏసీఎస్ చైర్మన్ కేడల పద్మ. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఎలుగు రాంచందర్, ఉపాధ్యక్షులు బైరి మహేందర్, సెక్రెటరీ ఎలుగు శ్రీనివాస్, కోశాధికారి దామెర వెంకటేశ్వర్లు. మత్స్య సొసైటీ అధ్యక్షులు బైరి రామేశ్వర్, ఎలుగు సాంబేశం. పాకాల వెంకటస్వామి, ఎలుగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి పట్టాలను పేదవారికే అందించాలి

### జిల్లా కలెక్టర్, సిపి కి... సమన్లు జారీ చేసిన జాతీయ ఎస్టీ కమిషన్



**మేడిపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని మేడిపల్లి 62/1 సర్వేనెంబర్ లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు బీదవాళ్లకు ప్రభుత్వ పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన పట్టాలను ల్యాండ్ మాఫియా అలాగే గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులతో కలిసి బలవంతంగా లాక్కోవడం జరిగింది. బాపూజీ నగర్ బాధితులు కలిసి గత సంవత్సర కాలంగా పోరాడుతున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని, జరుగుతున్న దౌర్జన్యాలను స్థానిక పిఎంసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత నాయక్ ను బాధితులు ఆశ్రయించడం జరిగింది. ఆమె వెంటనే స్పందించి చొరవ తీసుకొని స్వయంగా స్థానిక మేడిపల్లి ఎమ్మార్వోను, ఆర్డీవోను, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసి ల్యాండ్ మాఫియా పై, వారికి సహకరిస్తున్న రాజకీయ నాయకుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లాక్కున్న పట్టాలు తిరిగి ఇప్పించి అమాయకులైన నిరుపేద గిరిజనులను ఆదుకోవాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన, నేటికీ ఎటువంటి స్పందన లేదన్నారు. ల్యాండ్ మాఫియా, రాజకీయ నాయకుల బెదిరింపులు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి. ఈ విషయంపై స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారి నుంచి సరైన స్పందన కరువు అవడంతో, ఎటువంటి సమాధానం రాకపోయేసరికి మహిళ నాయకురాలు శ్రీలత నాయక్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించి బాధితుల సమస్యను జాతీయ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి మార్చి 2025న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు, రాచకొండ కమిషనర్ కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు జారీ చేసిన, ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదో వెంటనే వివరణ ఇవ్వాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. నెల రోజులు గడిచిన మేడ్చల్ జిల్లా కలెక్టర్, రాచకొండ పోలీస్ కమిషనర్ నుండి ఎటువంటి వివరణ రాకపోవడంతో ఈనెల 21వ తేదీన విచారణ సమన్లు జారీ చేసి మే 6వ తేదీన ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ ముందు హాజరై వివరణ ఇవ్వాలని లేనిచో చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈ సమన్లలో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలత బద్రు నాయక్ బాపూజీ నగర్ లో బాధితులతో కలిసి పర్యటించి పేద ప్రజల తరఫున పోరాడుతానని ఏ సమస్య వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధమని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు బద్రి, సౌందర్య, పద్మ, వసంత, పత్తిభాయి, స్థానిక బంజారా నాయకులు గూగులోతు శ్రీనివాస్ నాయక్, రవి నాయక్, సురేందర్ నాయక్, సుమన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ హెూటల్‌లో బీజేపీ సమావేశం

**ఆలేరు, ఏప్రిల్ 22 (నిఘా న్యూస్):** భువనగిరి ఎస్వి హెూటల్ లో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ చట్టం సవరణ 2025 జనజాగరణ అభియాన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉద్దేశించి మాట్లాడుతున్న యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నాయకురాలు బుల్లెట్ మాధురి తదితరులు పాల్గొన్నారు.





## విలేకరిని బెదిరించిన మాజీ కార్పొరేటర్ భర్త దానగళ్ళ

**మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

**గతంలో కబ్జాల వార్తలు రాసిన విలేకరులపై ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టిన యాదగిరి**

**మేడిపల్లి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అక్రమాలను నిర్భయంగా బయటపెడుతున్న విలేఖరిని ఫోన్ లో బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు బాధిత జర్నలిస్టుతో కలిసి మేడిపల్లి ఇన్స్పెక్టర్ అర్.గోవింద్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టు రమేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న అంశంపై తాను ఫోటోలు తీస్తుండగా భూ కబ్జాదారుడైన కాంగ్రెస్ నేత దానగళ్ల యాదగిరి ఫోన్ లో ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని వాపోయాడు. అతను ఫోన్ లో మాట్లాడిన బూతుల ఆడియో రికార్డులను పోలీసులకు అందించారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు కల్యూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులను బూతులు తిట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఎవ్వరు దుర్భాషలాడిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల ముందు టీచర్ల ధర్నా

**ప్రిన్సిపల్ ను తొలగించాలంటూ**


**ప్రవేట్ టీచర్ల ఫోరం డిమాండ్**




**ఉప్పల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండలంలోని నల్లచెరువు దగ్గర ఉన్నటువంటి శ్రీ చైతన్య స్కూల్లో పనిచేస్తున్న టీచర్లను గత ఆరు నెలలుగా ప్రిన్సిపల్ జ్యోత్స్న వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపల్ జ్యోత్స్న ను వెంటనే తొలగించాలని శ్రీ చైతన్య యాజమాన్యం ని డిమాండ్ చేశారు. టీచర్లతో, సిబ్బందితో అమర్యాదగా మాట్లాడుతున్నారని, అకారణంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. యజమాని స్పందించి ఇలాంటి ప్రిన్సిపాల్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిరవధిక ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, విష్ణు ప్రియ, స్వప్న, రాజు, నరేష్, శ్రీజ, నవ్య, సురేష్, కృష్ణవేణి, ప్రతిభ, మౌనిక, శ్రీదేవి, అయేషా, బిందు, సరిత, శ్రీధ, రచన, గిరిజ పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట సుందరీకరణ పనులు ప్రారంభం

**లాంఛనంగా ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**అంబర్‌పేట, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఏడాది అక్టోబర్‌లో వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి అంబర్ పేట బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. బతుకమ్మ కుంటకు సంబంధించిన కోర్టు వివాదం మంగళవారం పరిష్కారమయ్యిందన్నారు. బుధవారం హైడ్రా కమిషనర్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సందర్శించి స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ చెరువును పునరుద్ధరిస్తే పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని ఆయన అన్నారు. పనులకు సహకరించాలని స్థానికులను ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్దయెత్తున హాజరయ్యారు. అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని స్థానికులు కమిషనర్‌కు హామీ ఇచ్చారు.

### ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశావని

# ఇసుక మాఫియా దాడులు

- **ఎమ్మార్వోనే తమకు సమాచారం అందించిందని మాఫియా వెల్లడి**
- **భూ భారతి సదస్సులో ఎమ్మెల్యే, కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు**
- **ఇసుక మాఫియాకు తాను ఎటువంటి సమాచారం అందించలేదన్న ఎమ్మార్వో**



**పెబ్బేరు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అక్రమంగా ఇసక తరలిస్తున్నారని అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఓ యువకుడిని ఇసుక అక్రమార్కులు దాడి చేయడం పెబ్బేరు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే రామమ్మపేట గ్రామంలో అనుమతి లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇసుకను అక్రమంగా తరలిస్తుండటంతో గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ అనే యువకుడు నేరుగా పెబ్బేరు తహసీల్దారుకు ఫోను చేసి సమాచారం ఇచ్చాడు. దీంతో తహసీల్దార్ ఆ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి ఎవరో అనే విషయం ఇసుక అక్రమార్కులు తెలుసుకొని వెంకటేష్ గౌడ్ ను రామమ్మపేట గ్రామంలో తన ఇంటికి వెళ్లి టీ వీలర్ తాళాలు లాక్కొని అధికారులకు సమాచారం ఇస్తావా అని నానా భూతులు మాట్లాడుతూ దాడి చేసినట్టు బాధితుడు తెలిపాడు. అధికారులకు సమాచారం ఇచ్చావని తమకు తహసీల్దారే చెప్పారని వెంకటేష్ గౌడ్,తో చెప్పి దాడి చేయడంతో ఖంగుతిన్నాడు. దీంతో అతడు నేరుగా మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి పోర్టల్ అవగాహన సదస్సుకు వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో తన గోడును చెప్పుకున్నాడు. స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభిలు సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచాలని, మరోసారి ఇలాంటివి జరగకుండా చూడాలని తహసీల్దార్ లక్ష్మిని హెచ్చరించారు. అనంతరం పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డిని పిలిచి బాధితుడితో ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి ఆదేశాల ప్రకారం వెంకటేష్ గౌడ్ బుధవారం సాయంత్రం పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో దాడి చేసిన ఇసుక అక్రమార్కులపై ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి పోలీసులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు కూడా పంపిస్తున్నారు. అయినా ఇసుక మాఫియా తీరు మార్చుకోక పోగా, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడంపై పెబ్బేరు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరగరానిది జరిగితే వారి కుటుంబాలకు ఎవ్వరూ దిక్కని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు అభిప్రాయపడుతున్నారు. కాగా ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదుని ఫిర్యాదు చేసిన వ్యక్తి వివరాలు తనకు తెలియదని, అతను ఫోన్ లోనే మాట్లాడాడని, తాను స్వయంగా ఇసుక మాఫియాకు అతని పేరు తెలిపినట్లు ఆరోపించడం నిజం కాదని ఎమ్మార్వో స్పష్టం చేశారు.

## గడప గడపకు గులాబీ పండగ ఆహ్వానం

**బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని**

**ఆహ్వాన పత్రికలు అందజేసిన ఎమ్మెల్యే**



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో జమ్మిగడ్డలో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ 25 ఏళ్ల గులాబీ పండుగ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రికలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటిటికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చేయాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుందని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభ ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్



**వరంగల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వంతో కలిసి వివరిస్తున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ స్థలానికి విచ్చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి స్వాగతం పలికి అనంతరం సభ స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్ కి మ్యాప్ ద్వారా సభ ఏర్పాట్లను వివరించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు విచ్చేయుచున్న లక్షలాది మంది ప్రజలకు పార్టీ శ్రేణులకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగింది. వాహనాల పార్కింగ్ తాగునీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు సభను వీక్షించడానికి కావలసిన ఎల్ఈడి స్క్రీన్స్ విద్యుత్ లైట్లు అన్ని రకాల సౌకర్యాలతో సర్వం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం కేటీఆర్ సూచనలు సలహాల మేరకు మిగతా ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తామని తెలిపారు.

## మే 7న హైందవ భక్తి కళా సమ్మేళనం

**అన్నమాచార్య కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ విజయ శంకర స్వామి**



**ఇల్లందు, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అన్నమాచార్య కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ విజయ శంకర స్వామి ఆధ్వర్యంలో మే 7వ తేదీ ఇందిరా పార్క్ వద్ద హైందవ భక్తి కళా సమ్మేళనం నిర్వహించనున్న నేపథ్యంలో. ఇల్లందు పట్టణం స్టేషన్ బస్తి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో దీనికి సంబంధించిన గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.మే 7వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద హైందవ భక్తి కళా సమ్మేళనం నిర్వహణ ముఖ్య ఉద్దేశం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలన్న సంకల్పంతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందువులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని హైందవ భక్తి కళా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలి

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాకు పిలుపు**



**మద్దూర్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** అంగన్వాడి కేంద్రాలకు మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ధర్నాకు ఏప్రిల్ 24 న జిల్లాలో ఉన్న అంగన్వాడి టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిఐటియు మద్దూర్ ప్రాజెక్టు నాయకులు మొహ్మద్ అలీ పిలుపునిచ్చారు. బుదవారం ఐసిడిఎస్ మద్దూర్ ప్రాజెక్టు కార్యాలయంలో వినతి పత్రం అందచేసి ఆయన మాట్లాడుతూ మద్దూర్ ప్రాజెక్టు అంగన్వాడీ, మినీ టీచర్లు, హెల్పర్లు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలి వెళలని కోరారు. మే నెల మొత్తం ఎండలు తీవ్రంగా ఉంటాయని, వడదెబ్బ వల్ల పసిపిల్లలు అస్వస్థకు గురై అవకాశం ఉందని అన్నారు. విద్యా శాఖలో పాఠశాలలకు వేసవి సెలవులను అమలు చేస్తున్నారని మరి అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.

# శివాలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన కోతులు

- **సీసీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారణ**
- **మల్టీజోన్ ఐజీపి సత్యనారాయణ వెల్లడి**
- **వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు**




**సంగారెడ్డి, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** జిన్నారం మండలంలోని ఓ నిర్మాణంలో ఉన్న శివాలయం ముందు ప్రతిష్ఠించిన శివుడి విగ్రహం ధ్వంసమైన ఘటనపై విచారణలో అసలైన కారణం వెలుగులోకి వచ్చియాని మల్టీజోన్ ఐ జీ పి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యలయం లో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ ఈ శివాలయంలో విగ్రహం ద్వసం ఘటనలో కోతి దాడులే కారణమని స్పష్టం చేశారు. ఏప్రిల్ 19 తేదీ సాయంత్రం 5:24 గంటలకు కోతులు నిర్మాణంలో ఉన్న గోపురం పైకి ఎక్కి ఆ విగ్రహాన్ని తోసినట్లుగా సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిర్ధారించ బడిందన్నారు. అయితే ఏప్రిల్ 22న మదర్సా విద్యార్థులు ఆ ప్రాంతం గుండా తిరిగినట్లు చూసిన కొంతమంది స్థానికులు తప్పుగా అర్థం చేసుకుని మదర్సాపై దాడికి దిగారు. కొంత ఆస్తి నష్టం జరిగిందన్నారు. అసత్య ప్రచారాలు చేసి మత కలహాలు రెచ్చగొట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించి, పూర్తిగా నిజాలు తెలుసుకున్న తర్వాతే స్పందించాలన్నారు. ఇటువంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల క్రితం సదాశివపేటలో జరిగిన విగ్రహం ద్వసం ఘటనలో కూడా గేదె విగ్రహాన్ని ధ్వంసం చేసినట్టు విచారణలో తేలిందన్నారు. సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. ప్రజలు సామాజిక సామరస్యాన్ని కాపాడాలని, సోషల్ మీడియా ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే పద్ధతులను భరించబోమని ఐ జి స్పష్టం చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే గట్టి చర్యలు తప్పవని ఐజీ సత్యనారాయణ హెచ్చరించారు.

## బట్టతలకు మందంటూ శిబిరం

**నిర్వాకులు హరీష్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**ఉప్పల్, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ భాగాయత్ లో బట్టతలకు మందంటూ ఏర్పాటు చేసిన శిబిరం నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి ఉప్పల్లోని భగాయత్ లో ఏర్పాటుచేసిన బట్టదలకు మందు శిబిరం వద్దకు జనాలు చేరుకున్నారు. వందలాది మంది లైన్ లో బట్టతల బాబులు నిలబడ్డారు. ఒకరికి ఫీజు 300 రూపాయలని, షాంపూ, బట్టతలకు ఆయిల్ కి మరో 700 రూపాయలు వసూలు చేశారు. ఒకరికి సుమారు అన్ని కలిపి వేయి రూపాయలు వసూలు చేశారు. నిజంగా వస్తాయో తెలియదు కానీ బాగా జనం ఎగబడ్డారు. శిబిరానికి ఎలాంటి అనుమతులు లేవు, కానీ జనాలు భారీగా గుమికూడారు. రాజనాయక్ తండా సూర్యాపేట చెందిన హరీష్ డిల్లీకి చెందిన ఫ్రాంచేసిని తీసుకొని ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఉప్పల్ పోలీసుల హరీష్ ను అదుపులోకి తీసుకున్నారు. శిబిరం వద్దకు మళ్లీ చేరుకున్న పోలీసులు, అందరినీ ఇక్కడి నుండి వెళ్లగొట్టే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో అప్పటికే డబ్బులు చెల్లించుకున్న బాధితులు, శిబిరం నిర్వాహకుల నుండి, బాధితులు డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com